రెండు కుండల సంస్కృతిపై ఒంటి కాలిపై లేచి... ఆ వ్యవస్థను సంపూర్ణంగా భూస్థాపితం చేసిన దళిత వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్. తను చదవుకునే స్కూల్ లో రెండు కుండలు పెట్టేవారు. ఒకటి దళిత విద్యార్థులకు... ఇంకొకటి దళితేతర అగ్రవర్ణ విద్యార్థులకు. ఈ విషయంపై ఆగ్రహించిన బాల బాబూజీ, ఎవరూ చూడకుండా కుండలను తానే పగలగొట్టి, ఎవరో పగలగొడుతున్నారని ఫిర్యాదు చేసేవాడు. మళ్లీ పెట్టేవారు జగ్జీవన్ మళ్ళీ పగలగొట్టేవాడు. చివరికి జగ్జీవన్ అభిమతాన్ని గమనించిన హెడ్మాస్టర్ విద్యార్థులందరికీ స్కూల్లో ఒకటే కుండ ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో జగ్జీవన్ శాంతించాడు, సంతోషించాడు. అలా జగ్జీవన్ రామ్ భవిష్యత్ పోరాటాలకు స్కూల్లోనే పునాదులు పడ్డాయి. బనారస్‌లో క్షవరం కోసం మంగలి షాప్‌కి వెళ్ళేవాడు. జగ్జీవన్ రాం చర్మకార కులస్థుడని తెలిశాక, మంగలి వారు క్షవరం చేయడం మానేశారు. చర్మకారులకు క్షుర కర్మ చెయ్యడానికి నిరాకరించడం మానవత్వానికే తీరని అవమానమని, ఇందుకు నిరసనగా ప్రజలు మంగలి షాపులను బహిష్కరించాలని జగ్జీవన్ రామ్ బస్తీలన్నీ తిరిగి జనాన్ని కూడగట్టాడు. ప్రజలు బహిష్కరించడం మొదలుపెట్టారు దీనితో మంగలివారు వైఖరిని మార్చుకుని చర్మకారులకు క్షవరాలు చేయడానికి ముందుకు వచ్చారు. ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి... జీవితాంతం కుల రహిత సమాజం కోసం, అణగారిన వర్గాల కోసం కృషి చేసిన నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్. ఈ దేశంలోని దళిత జాతికి రెండు కండ్లు లాంటి నాయకుల్లో ఒకరు అంబేద్కర్ అయితే... మరొకరు బాబూ జగ్జీవన్ రామ్. నేడు (ఏప్రిల్ 5వ తేదీన) ఆయన జయంతి పురస్కరించుకుని, ఆ మహనీయులు దేశానికి చేసిన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉంది. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత, గొప్ప సంఘ సంస్కర్త. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేశారు. సామాజిక వివక్ష, కుల వివక్షను, అణచివేతను జయించిన యోధుడు బాబూజీ. సమాజం బాబు జగ్జీవన్‌రామ్‌ను ఇప్పటికీ గుర్తు పెట్టుకుందంటే... ఈ దేశానికి... ఈ దేశంలోని నిమ్నవర్గాలకు ఆయన చేసిన సేవలే కారణం. పరిపాలనా దక్షత, ప్రజల పట్ల ఎనలేని ప్రేమ, నిస్వార్థ సేవలతో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందారు. ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారు. సామాజిక సంస్కరణోద్యమాల్లో జగ్జీవన్‌రామ్ విశిష్టమైన స్థానాన్ని పదిల పరుచుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం. ఈ దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. బాబూ



జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను మనమంతా స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నది. అత్యంత పేదరికంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారు. జాతీయోద్యమంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరిషత్ సభ్యునిగానూ సేవలందించారు. స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగానూ సేవలు అందించారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగానూ బాబూజీ తనదైన ముద్ర వేశారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారు. బాబూజీ స్ఫూర్తితో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని, ఆయన ఆశయ సాధనకు మా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. కుల రహిత సమాజం కోసం బాబూ జగ్జీవన్ రాం తన జీవితమంతా కృషి చేశారని... రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారు. ఆయన కుమార్తె మీరా కుమార్... తొలి దళిత లోక్‌సభ స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీయే చేసింది. తెలంగాణ బిల్లు పార్లమెంట్ పాస్ అవుతుంటే... ఆమెనె కీలక పాత్ర పోషించింది. అందుకే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకి ఆమెకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని స్పష్టంగా చెప్పవచ్చు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్, ఇళ్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విడివిడిగా ఉండేవని, ప్రస్తుతం దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ప్రతి నియోజకవర్గంలో ఒకే క్యాంపస్‌లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి, కులాల మధ్య అంతరాలు చెరిపేయాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం బలంగా భావిస్తున్నది. ప్రజా ప్రభుత్వంలో ఒక దళిత బిడ్డ ప్రసాద్ కుమార్‌ని స్పీకర్ చేసుకున్నది కాంగ్రెస్ పార్టీ. మరొక దళిత బిడ్డ భట్టి విక్రమార్క గారిని డిప్యూటీ సీఎం చేయడం జరిగింది. ఇంకొక దళిత బిడ్డను దామోదర రాజనరసింహను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, సంక్షేమ హాస్టళ్ళలోనే చదువుకొని వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కూడా మంత్రిని చేసింది తెలంగాణ ప్రజా ప్రభుత్వం. ఈ మధ్యనే దళితులకు న్యాయం జరిగే విధంగా వర్గీకరణ సైతం చేయడం జరిగింది. అసలు ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు, అధికారం కల్పించింది కాంగ్రెస్ పార్టీనేనని అందులో బాబూ జగ్జీవన్ రామ్ కృషి చెప్పుకోతగినదని గుర్తించాలి. జగ్జీవన్ రామ్ ఆర్య సమాజం వారి విద్యార్థి వసతి గృహంలో భోజనం చేస్తూ కాలేజీకి వెళ్లేవాడు. జగ్జీవన్ రామ్ కులం తెలుసుకున్న హాస్టల్లోని వంటవారు అతని పాత్రలు కడగడం మానేసారు. ఈసంగతి తెలియగానే మెస్ మేనేజర్ పనివారిని మందలించాడు. ఫలితం లేదు. జగ్జీవన్ రామ్ హాస్టల్‌లో ఉన్నంత వరకు ఏ ఒక్క దళితేతర పని వారు అంట్లు తోమే పనిలో చేరలేదు. ఒక అధ్యాపకుని ఆహ్వానం మేరకు జగ్జీవన్ రామ్ నాలుగు రోజులు అతని ఇంట్లో భోజనం చేశాడు. నాలుగో రోజు జగ్జీవన్ రామ్ చర్మకారుడని తెలిసిన నౌకర్లు అధ్యాపకుని ఇంట్లో పని మానేశారు. ఆ తర్వాత ఆశీఘాట్‌లో ఒక శూద్రుని ఇంటిని జగ్జీవన్ రామ్ అద్దెకు తీసుకున్నాడు. ఒక నెల అద్దె అడ్వాన్స్ కూడా చెల్లించాడు. మరుసటి రోజు ఇంట్లో చేరడానికి సామాన్యులతో వెళ్లగా ఆ ఇంటి యజమాని అడ్వాన్స్ డబ్బుతో ఎదురొచ్చాడు. తానొక పూజారి వద్ద నౌకరిని అని, చర్మకారులైన మీకు ఇల్లు అద్దెకిచ్చిన సంగతి తెలిస్తే తన ఉద్యోగం ఊడుతుందనీ, ఇరుగు పొరుగులు కూడా హేళన చేస్తారు కనుక, అడ్వాన్స్ డబ్బు వెనక్కి తీసుకుని తిరిగి వెళ్ళమని జగ్జీవన్ రామ్‌ని ఇంటి యజమాని కోరాడు. చాలా అవమానంగా భావించిన జగ్జీవన్‌రామ్ 'అడ్వాన్స్ కూడా ఇచ్చాను. ఇప్పుడు వద్దంటున్నావు. ఏం చేసుకుంటావో చేసుకో. నేను ఇక్కడి నుంచి కదలను' అంటూ సామానుతో సహా అద్దె ఇంట్లోకి ప్రవేశించాడు.



సాగర్ వనపర్తి, సామాజిక విశ్లేషకులు
9100004402

# కాంగ్రెస్‌కి కౌంటౌన్ డౌన్ స్టార్ట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ పార్టీ మరోసారి తన సత్తా చాటింది. క్యాతన్‌పల్లి, ఇబ్రహీంపట్నం పురపాలక పీఠాలను కైవసం చేసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఈ విజయం కేవలం పదవుల దక్కించుకోవడం మాత్రమే కాదని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మారబోయే రాజకీయ సమీకరణాలకు ఇది బలమైన సంకేతమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పుగా దీనిని అభివర్ణిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేవలం రెండున్నరేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రస్థాయిలో వ్యతిరేకత మొదలైందని, ఈ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ ప్రారంభమైందని, ఇకపై ఆ పార్టీ పతనం తప్పదని కేటీఆర్ జోస్యం చెప్పారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు నలుదిశలా ఇదే సందేశాన్ని పంపాయని ఆయన పేర్కొన్నారు. అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ ఎన్ని అరాచకాలకు పాల్పడినా, గులాబీ సైనికులు మొక్కవోని ధైర్యంతో ఎదురొడ్డి నిలిచారని కొనియాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సాగిన ఈ పోరాటంలో అప్రజాస్వామిక శక్తులకు ప్రజలు గుణపాఠం చెప్పారని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ గెలుపు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జరగబోయే మరిన్ని ఎన్నికలకు ఇది ఒక దిక్సూచిలా పనిచేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ పీఠాలను దక్కించుకున్న నూతన చైర్మన్లు, వైస్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలుపుతూనే, ఈ విజయం వెనుక ఉన్న నాయకత్వ ప్రతిభను కేటీఆర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, రంగారెడ్డి జిల్లా



అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పర్యవేక్షణలో పార్టీ కేడర్ అత్యంత వ్యూహాత్మకంగా పనిచేశారని అభినందించారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా పక్కా ప్రణాళికతో ముందుకు సాగి ప్రత్యర్థులను చిత్తు చేయడంలో వీరి కృషి మరువలేనిదని పేర్కొన్నారు. అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న కౌన్సిలర్లను చూసి గర్విస్తున్నానని కేటీఆర్ ఉద్వేగంగా వ్యాఖ్యానించారు. వారి ధైర్యమే బీఆర్ఎస్ పార్టీకి అసలైన బలమని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజకీయాల్లో ప్రలోభాలు, బెదిరింపులు సహజమని భావించే కాంగ్రెస్ నేతలకు ఇక్కడి కౌన్సిలర్లు గట్టి షాక్ ఇచ్చారని కేటీఆర్ అన్నారు. అక్రమ మార్గాల్లో మున్సిపాలిటీలను హస్తగతం చేసుకోవాలని చూసిన హస్తం పార్టీ నేతల ప్రయత్నాలు ఫలించలేదని ఎద్దేవా చేశారు. ఎన్ని రకాల ఒత్తిళ్లు తెచ్చినా, బెదిరింపులకు పాల్పడినా మొక్కవోని దీక్షతో ఒక్క తాటిపై నిలిచిన కౌన్సిలర్లకు ఆయన ప్రత్యేకంగా సెల్యూట్ చేశారు. పార్టీ మీద ఉన్న నమ్మకం, నాయకత్వం పట్ల ఉన్న గౌరవం వల్లనే ఈ ఐక్యత సాధ్యమైందని ఆయన వివరించారు. ఈ తరహా నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉన్నంత కాలం బీఆర్ఎస్ జైత్రయాత్రను ఎవరూ ఆపలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

క్యాతనపల్లి మున్సిపాలిటీ గెలుపులో మిత్రపక్షమైన సీపీఐ పాత్రను కేటీఆర్ ప్రత్యేకంగా శ్లాఘించారు. కమ్యూనిస్టు కామ్రేడ్లు అడుగడుగునా ప్రదర్శించిన పోరాట పటిమ తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే శక్తులు ఏకమైతే ఎలాంటి ఫలితాలు వస్తాయో ఈ గెలుపు నిరూపించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే క్రమంలో భావసారూప్యత కలిగిన పార్టీల మధ్య ఉన్న ఈ సమన్వయం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అణచివేత ధోరణిని అవలంబిస్తున్న పాలకులకు వామపక్షాల అండతో బుద్ధి చెప్పడం ఒక చారిత్రక అవసరమని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ గడ్డపై అవినీతి, అక్రమాలకు తావులేదని ఈ తీర్పు స్పష్టంగా తేల్చిచెప్పిందని కేటీఆర్ పేర్కొన్నారు. అధికార పార్టీ అప్రజాస్వామిక చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తమ ఓటు హక్కుతో సమాధానం చెబుతారని హెచ్చరించారు. రెండున్నరేళ్లలోనే పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వం దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ఒక్కటే కావచ్చునని ఆయన విమర్శించారు. హామీల అమలులో విఫలమై, కేవలం కక్ష సాధింపు రాజకీయాలకే పరిమితమైన రేవంత్ సర్కారుకు ఈ ఫలితాలు ఒక పెద్ద హెచ్చరిక అని అన్నారు. పాలన గాలికి వదిలేసి, ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుంటే ప్రజలు క్షమించరని ఆయన స్పష్టం చేశారు. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల నుంచి నేటి మున్సిపల్ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ చుక్కలు చూపిస్తోందని కేటీఆర్ అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు గులాబీ జెండా రెపరెపలాడుతుండటం పార్టీ మూలాలు ఎంత బలంగా ఉన్నాయో తెలియజేస్తోందని వివరించారు. కష్టకాలంలో పార్టీని వెన్నంటి ఉండి, గులాబీ జెండాను ఎత్తుకున్న ప్రతి సైనికుడిని పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమమే తమ ప్రథమ ప్రాధాన్యమని, వారి త్యాగాలను ఎన్నటికీ మరువమని కేటీఆర్ ఉద్ఘాటించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో శ్రమిస్తున్న ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు రేవంత్ రెడ్డి సారథ్యంలో విధ్వంసానికి గురవుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పథకాలు నిలిచిపోయాయని, సంక్షేమం కుంటుపడిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను పక్కనబెట్టి, సొంత ప్రయోజనాల కోసం పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించేది లేదని, ప్రతి అడుగులోనూ ప్రజాపక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఈ విజయాలు అందించిన ఉత్సాహంతో ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ రగిలించాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకగా మారి అసెంబ్లీ లోపల, బయట పోరాటం ఉధృతం చేస్తామని ఆయన ప్రకటించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ఎన్నికల్లో కూడా ఇదే ఫలితాలు పునరావృతం అవుతాయని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, కాంగ్రెస్ వైఫల్యాలను తూర్పారబడుతున్నారని విశ్లేషించారు. సోషల్ మీడియాలో యువత స్పందిస్తున్న తీరు, క్షేత్రస్థాయిలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ బీఆర్ఎస్ వైపు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కుతోందని, కానీ ప్రజాబలం ముందు అధికార బలం ఎప్పుడూ ఓడిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గెలుపు కేవలం ఆరంభం మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు.

## సీఎం సహాయం నిది చెక్కుల పంపిణి

**అందజేసిన ఉబ్బు వెంకటయ్య మార్కెట్ కమిటీ చైర్మన్..ఆకుల ఇంద్రసేనారెడ్డి వైస్ చైర్మన్**



**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని తూప్రాన్ పేట్ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కంకణాల చంద్రయ్య కు 15,000 రూపాయలు మరియు ఏర్పుల అనిల్ కు 40,000 రూపాయలు లబ్ధిదారుల కుటుంబలకు ముఖ్యమంత్రి సహాయానిది నుండి చెక్కులను చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్ర సేన రెడ్డి మరియు డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు పబ్బు రాజు గౌడ్ చౌటుప్పల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,డీసీసీ కార్యదర్శి అర్ధ వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెలిగే రాజశేఖర్ రెడ్డి,తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్,గంధం ఆంజనేయులు,వర్కురి బాను,ఎర్రుల్ల నర్సింహా,మరియు మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ద్వజస్తంభ ప్రతిష్ఠాపన

- చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్



**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని దండు మల్కాపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మరియు జాతర సందర్భంగా ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన కన్నుల పండుగగా ఘనంగా జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ధ్వజస్థంభ దాతగా ముందుకు వచ్చిన నెల్లికంటి హరిప్రసాద్ కి అలాగే అన్నదాన కార్యక్రమం దాతగా సహకరించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ శనివారం నుండి మంగళవారం రోజు వరకు జరిగే కల్యాణ మహోత్సవం మరియు జాతర కార్యక్రమాలని ఆగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.కాబట్టి గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు,అందరూ పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయగలరని కోరారు.ఈ వెడుకలో శ్రీ రామలింగేశ్వర దేవాలయం ధర్మకర్తలు దౌడి లింగస్వామి, సిల్వేరు శంకర్ జెర్రిపోతుల అకిల మహేందర్ ఎల్లంకి లింగచారి,ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని,వేదపండితులు మంత్రోచ్చారణ కార్యమన్ని వైభవంగా జరిపించారు.

## గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్టు

- ఐదు మొక్కలు స్వాధీనం

**విశాలభారతి , పెద్దపల్లి:** సుల్తానాబాద్ మండలం ఆరేపల్లి గ్రామ శివారులో గల సాయిరాం బ్రిక్స్‌లో ఒక వ్యక్తి గంజాయి మొక్కలు పెంచుతున్నాడనే సమాచారం మేరకు ఈరోజు సుల్తానాబాద్ ఎస్ఐ తన సిబ్బందితో పాటు మండల వ్యవసాయ అధికారి పైడితల్లితో కలిసి సాయిరాం బ్రిక్స్‌లో తనిఖీ నిర్వహించారు.తనిఖీల సమయంలో అక్కడ గంజాయి మొక్కలు పెంచుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన సుకల్పరబోయి అనే వ్యక్తి గత ఐదు నెలల క్రితం సాయిరాం బ్రిక్స్‌లో పనిచేయడానికి వచ్చాడు.గంజాయి సేవించే అలవాటు ఉండడంతో తన వెంట తెచ్చుకున్న గంజాయి గింజలను నాటి మొక్కలను పెంచుతున్నట్లు తెలిసింది.ఈ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసిన ఐదు మొక్కల విలువ సుమారు రూ.50,000 వరకు ఉంటుందని అంచనా.



## నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు




**విశాలభారతి, గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ ఐ రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని జి ఎం ఆఫీస్ వద్ద, 5 ఇంక్లైన్ చౌరస్తా, అడ్డగుంటపల్లి, పలు ప్రాంతాలలో నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంది నిర్వహించి ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## స్కూటీ దొంగ అరెస్ట్నాలుగు వాహనాలు స్వాధీన

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణంలో జరిగిన స్కూటీ దొంగతనం కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్ట్ చేశారు. గుండ్రంపల్లి గ్రామానికి చెందిన గరిసే రామస్వామి తన Destini 125 స్కూటీ (TS05FV7147) ను 01.04.2026న చౌటుప్పల్‌లోని ఎల్లప్ప హోటల్ సెల్లార్‌లో పార్క్ చేసి వెళ్లగా, తిరిగి వచ్చేసరికి అది కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ ఆదేశాల మేరకు ఎస్.ఐ కనకటి యాదగిరి, సిబ్బంది మల్లాం సందీప్, ఎం.భారద్వాజ్, ఉడుగు సైదులు కలిసి 04.04.2026 ఉదయం వలిగొండ ఎక్స్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ఒక వ్యక్తి స్కూటీపై వస్తూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి వెంటనే పట్టుకున్నారు. విచారణలో అతను నార్కట్‌పల్లి ఎస్సీ కాలనీకి చెందిన పందుల విష్ణువర్ధన్ అలియాస్ చింటు (21)గా గుర్తించారు. అతను చౌ



టుప్పల్‌లో ఎల్లప్ప హోటల్ సెల్లార్ నుంచి స్కూటీ దొంగిలించానని ఒప్పుకున్నాడు. అదేవిధంగా గతంలో మరిన్ని మూడు బైక్‌లుదొంగిలించినట్లు తెలిపాడు.నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసిన వాహనాలు: TS05FE7147 - Destini 125 స్కూటీ (చౌటుప్పల్ కేసు), TS30E6919 - యూనికార్న్ బైక్, AP24Y4578 - గ్లామర్ బైక్ (హయత్‌నగర్ కేసు), AP24AM3551 - స్ప్లెండర్ ప్లస్ (నల్గొండ 2 టౌన్ కేసు) నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ అనంతరం శనివారం న్యాయస్థానానికి హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు.

## ఆదిలాబాద్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎంపిక


**డీసీసీ వైస్-ప్రెసిడెంట్‌గా భగునూరే మాధవరావు పటేల్ నియామకం**

**ఆదిలాబాద్, విశాలభారతి:**



ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని పంచవతి హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రకటించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన భగునూరే మాధవరావు పటేల్‌ను జిల్లా డీసీసీ వైస్‌ప్రెసిడెంట్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ నరేష్ జాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్న నాయకులను గుర్తించి వారికి సముచిత స్థానాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడికి చేరేలా పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. దాదాపు 40 సంవత్సరాలుగా పార్టీకి విధేయంగా సేవలందిస్తున్న భగునూరే మాధవరావు పటేల్‌కు ఈ పదవి రావడం గర్వకారణమని, ఆయన ప్రజల మధ్య ఉండే నాయకుడని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, బోత్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్, ఆదిలాబాద్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా జోగు అనిల్



**దేవరుప్పుల, విశాలభారతి:** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జోగు అనిల్ ను మండలం ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా జనగాం జిల్లా ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ చేతుల మీదుగా అనిల్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఉపసర్పంచ్ లకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంలో ఫోరమ్ కీలక పాత్ర పోషించాలని, అవసరమైతే పోరాట పతంలోనూ ముందుండాలని, సూచించారు. ఉపసర్పంచ్ ల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేవరుప్పుల ఉప సర్పంచ్ ల నూతన అధ్యక్షుడు జోగు అనిల్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యత అప్పగించిన ఉపసర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోరం బలోపేతానికి కృషి చేస్తూ ప్రతి ఉపసర్పంచ్ సమస్యను పరిష్కరించే దిశగా కట్టుబడి పని చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉప సర్పంచ్ లు ఫోరం నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చోడలో "పోలీస్ అక్క" అవగాహన కార్యక్రమం




**ఆదిలాబాద్ , విశాలభారతి:** ఇచ్చోడ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఇచ్చోడ పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం "పోలీస్ అక్క" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాలికలకు మహిళా పోలీస్ కానిస్టేబుల్ పూజ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించి, ప్రస్తుత సమాజంలో జాగ్రత్తగా ఎలా మెలగాలో అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, ఆడపిల్లలపై జరుగుతున్న వేధింపులపై చట్టపరమైన అవగాహన అవసరమని, ఇందులో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ సమస్యలను నివారించేందుకు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రాథోడ్ అవీన్ కుమార్, ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు ఉషారాణి, సుజాత, శంకర్, భారతి, మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

**విశాలభారతి, పెద్దపల్లి:** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరికి కోర్టు జైలు శిక్ష విధించింది. ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన మెట్టు ప్రసాద్, బి. రవి అనే ఇద్దరిని శనివారం సుల్తానాబాద్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ న్యాయమూర్తి దుర్గం గణేష్ సమక్షంలో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి ఇద్దరికి రూ.1000 జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు అవసరమైన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

## అరుణోదయ ఏడవ మహాసభలకు ఘన ఆహ్వానం

**డప్పుల దరువులతో దోపిడీకి సవాల్**



**ఆలేరు,విశాలభారతి:** దోపిడీ రాజ్యంపై ఎక్కుపెట్టిన గళంగా, శ్రామిక వర్గాల పోరాటాలకు అండగా నిలిచిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 52 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలను నిర్వహించుకోనుంది.1974లో ఆవిర్భవించిన అరుణోదయ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో, నక్సల్బరి జ్యోతితో, గోదావరి లోయ ప్రతిఘటన ఆత్మతో జనపద గీతాల ద్వారా దోపిడీ, పీడన, అసమానతలకు వ్యతిరేకంగా పోరాట పథంలో ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు.హైదరాబాద్ నడిగడ్డపై 2026 ఏప్రిల్ 10, 11 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర ఏడవ మహాసభలను కవులు, రచయితలు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు శికిలం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి యెలగందుల సిద్ధులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలో మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఇక్కిరి సహదేవ్, పి. సుదర్శన్, మాలోత్ మోతీలాల్, మారుజోడు సిద్దేశ్వర్, ఆర్. ఉదయ్, మామిడాల భానుచందర్, వడ్డేపల్లి బాలరాజు, మారుజోడు కుమార్, నల్ల నర్సింగరావు, దార భాస్కర్, మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


## మూటకొండూరు పీహెచ్‌సీలో వైద్య శిబిరం



**మోటకొండూర్, విశాలభారతి:** మూటకొండూరు పీహెచ్‌సీలో ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు.డాక్టర్ కట్ట విజయ్, సర్పంచ్ భూమండల జయమ్మ శ్రీనివాస్ తదితరులు శిబిరాన్ని ప్రారంభించారు.శిబిరంలో బీపీ, షుగర్, టిబి వంటి వ్యాధులపై పరీక్షలు నిర్వహించి 80 మందికి ఉచితంగా మందులు అందించారు.అవసరమైన వారిని పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేశారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేరూరు ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక

**HPV వ్యాక్సిన్ మీ బిడ్డ భవిష్యత్ రక్షణ కవచకం- డాక్టర్ తరుణ్**



**వాజేడు , విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 లో భాగంగా డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ వ్యాక్సిని గురించి అవగాహన కార్యక్రమా నిర్వహించారు. పేరూరు వైద్య అధికారి మాట్లాడుతూ.. పిల్లల యొక్క తల్లిదండ్రులు ఒక అడుగు ముందుకేస్తూ మీ బిడ్డల భవిష్యత్తు రక్షణ కవచకంగా గర్భాశయ క్యాన్సర్ నివారణ HPV టీకా తప్పనిసరిగా మీ బిడ్డలకు వేయించాలని HPV టీకా చాలా ముఖ్యమైనది గర్భాశయ క్యాన్సర్ రెండవ అతిపెద్ద సాధారణ క్యాన్సర్ లో ఒకటి .దీనివలన 42 వేల మంది చనిపోయినారు.ఈ HPV టీకా ముఖ్యంగా బాలికలలో గర్భాశయ క్యాన్సర్లు రాకుండానివారించగలదు అని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పేరూరు పంచాయతీ సర్పంచ్ గోద్దే సరోజిని , కృష్ణాపురం సర్పంచ్ పూణెం విజయబాబు , టేకులగూడెం సర్పంచ్ చిడెం బాలకృష్ణ చంద్రు పట్ల సర్పంచ్ అనుముల సంధ్యారాణి HEO వేణుగోపాలకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ రమాదేవి ANM శకుంతల, శ్రీదేవి, సుమలత ,శారదా రాజ్యలక్ష్మి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**మోత్కూరు, విశాలభారతి;** మండలంలోని పాటిమాట్ల గ్రామానికి చెందిన రాచకొండ సుధాకర్ గౌడ్ వృత్తి రీత్యాలో భాగంగా ప్రతిరోజు మాదిరిగానే శనివారం తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారి పడి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన సుధాకర్ గౌడ్ ను కుటుంబ సభ్యులు, స్థానికులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. తీవ్రంగా గాయపడిన సుధాకర్ గౌడ్ ను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ ఉపసర్పంచ్ గిరగాని శ్రీనివాస్ కోరారు.

# ఇబ్రహీంపట్నంలో ఏవీఎన్ లేక్ ఫీల్డ్ గ్లోబల్ స్కూల్ ప్రారంభం

**సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం – ప్రముఖుల హాజరు**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని చర్లపటేల్ గూడ రోడ్డులో నూతనంగా నిర్మించిన AVN లేక్ ఫీల్డ్ గ్లోబల్ స్కూల్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, పాఠశాల చైర్మన్ మరియు ఎమ్మెల్సీ AVN రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, అలాగే నేతలు రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు కొమురయ్య, అద్దంకి దయాకర్, రాజ్యసభ సభ్యులు వెం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వెంకటరమణ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ఆధునిక సదుపాయాలను పరిశీలించిన ముఖ్యమంత్రి, విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## సుజాత ఇంటర్నేషనల్ స్కూల్‌పై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం

- అధిక ఫీజుల వసూళ్లపై తల్లిదండ్రుల ధర్నా
- గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బ్యాగరి అరుణ్ కుమార్




**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ అధిక ఫీజులు వసూలు చేస్తోందని ఆరోపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మద్దతు ప్రకటించి కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, సుజాత స్కూల్ వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి దాదాపు 33 శాతం వరకు ఫీజులు పెంచడం పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజుల సమస్యపై జిల్లా కలెక్టర్, డీఈఓలకు ఫిర్యాదు చేసి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల ఎంఈఓ వెంటనే పాఠశాలలో ఫీజులపై విచారణ జరిపి యాజమాన్యానికి నోటీసులు జారీ చేయాలని కోరారు. డిమాండ్లను పట్టించుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరవధిక ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు ధన్యవాదములు



**సికింద్రాబాద్, విశాలభారతి :** నామాల గుండు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో చైర్మన్ కాచం రాము, ధర్మకర్తలు అరున్ కుమార్, చందు, ప్రతాప్ కుమార్, శ్యామల్ రమణి, సాయి కుమార్,బేతాల నరేష్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగినటువంటి హనుమజ్జయంతి వేడుకలు, గడ్డం అశోక్ మిత్రుల సహకారంతో అన్న దానం, భజరంగ్ మిత్ర బ్రుందం సహకారం తో మహా రధయాత్ర ఎంతో బ్రహ్మండంగా పూర్తి చేసిన విషయం విదితమే కార్యక్రమాలన్నీ శాంతియుతంగా జరగడానికి సహకరించిన పోలీస్ శాఖ కి ధన్యవాదాలు తెలియజేస్తూ, స్థానిక చిలుకలగూడ సిఐ రామకృష్ణ కి కాచం రాము శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు రాచమల్ల క్రిష్ణ మూర్తి, భాస్కర్ గిరి, ధనుష్ బాబు, కనకట్ల హరి, అంబాల రాజు, సంపత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**రాజేంద్రనగర్, విశాలభారతి :** ఖానాపూర్ సర్వే నెంబర్ 65లో గల ఓపెన్ ల్యాండ్ (క్రికెట్ గ్రౌండ్) ప్రాంతంలో ఉన్న చెట్ల పొదల్లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉన్నట్లు పెట్రోలింగ్ మొబైల్03కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ మురళీధర్ గారు, మొబైల్ స్టాఫ్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, మృతుడి వయస్సు సుమారు 30-35 సంవత్సరాల మధ్య ఉండి, శరీరం కుళ్లిన స్థితిలో ఉండడంతో గుర్తించడం కష్టంగా ఉంది. ప్రాథమిక పరిశీలనలో, ఆ వ్యక్తి సుమారు 10 రోజుల క్రితం తన చొక్కాతో కాంపౌండ్ వాల్ మరియు పక్కనే ఉన్న ఫెన్సింగ్ మధ్య ఖాళీ ప్రదేశంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది. మృతదేహాన్ని బయటకు తీసి శవ పంచనామా నిర్వహించి, తదుపరి విచారణ కోసం ఉస్మానియా మార్చ్యూరీకి తరలించి భద్రపరచారు. మరణానికి ఖచ్చితమైన కారణాన్ని తెలుసుకోవడానికి పోస్ట్‌మార్టం పరీక్ష నిర్వహించబడుతుంది. ఈ వ్యక్తి గురించి ఎవరైనా సమాచారం కలిగి ఉంటే దయచేసి 8712568341, 8712663110 నంబర్లకు సమాచారం అందించగలరు.

## భవన యజమానులకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలి



**రాజేంద్రనగర్, విశాలభారతి:** శంషాబాద్ బస్ స్టాండ్ నుండి రాళ్లగూడ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో, రహదారి పక్కన ఉన్న భవన యజమానులకు ఎలాంటి నష్టం జరగకుండా పనులు చేపట్టాలని కోరుతూ ప్రజల తరపున శంషాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్ చంద్రకల మేడమ్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించాము. ఈ రోడ్డు విస్తరణ పనులు పట్టణ అభివృద్ధికి ఎంతో కీలకమైనవి అయినప్పటికీ, ఇరు వైపులా ఉన్న భవనాలు, దుకాణాలు మరియు వ్యాపారాలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేకంగా అభ్యర్థించాము. ప్రజల సమస్యలను గుర్తించి, వారికి ఇబ్బందులు కలగకుండా సరైన ప్రణాళికతో పనులు చేపట్టాలని కోరాము. అదేవిధంగా, ఈ అభివృద్ధి కార్యక్రమానికి పట్టణ ప్రజలు, భవన యజమానులు మరియు మేమందరం పూర్తి సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశాము. ప్రజల సౌకర్యం, రవాణా సౌలభ్యం , పట్టణ అభివృద్ధి దృష్ట్యా ఈ పనులు సమర్థవంతంగా పూర్తయ్యేలా కలిసి పనిచేయాలని సంకల్పించాము. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్. గణేష్ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కోలన్ మహేందర్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ , కోఆప్షన్ మెంబర్ ప్రసాద్, భవన యజమానులు మరియు పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ




**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీలో వేసవి కాలంలో తీవ్రమైన ఎండ తాకిడిని దృష్టిలో ఉంచుకుని వీధి వ్యాపారులకు ఉపశమనం కలిగించేలా లైన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు ముఖ్య అతిథులుగ పాల్గొని వ్యాపారులకు గొడుగులను అందజేశారు. జిల్లా జిఎంటి కోఆర్డినేటర్ ఎంజేఫ్ ఎల్ఎన్ గుడిపూడి వెంకటేశ్వరరావు సహకారంతో ముఖ్యంగా కూరగాయల వ్యాపారులకు ఈ గొడుగులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో రోడ్లపై వ్యాపారం చేసే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.

## పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**విశాలభారతి, గోదావరిఖని:**

ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న మాదిరిగా పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను అభ్యర్థించారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 11 వ డివిజన్ సంజయ్ నగర్ , జ్యోతి నగర్ ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ కారెంగుల రమ్య , నాయకులు దాసరి విజయ్ తదితరులతో కలిసి ఆయన పర్యటించారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సహకరించి చెత్త బయట వేయకపోతే కాలువలన్నీ సాఫీగా ప్రవహించి పూడిక తొలగించడానికి డబ్బులు ఖర్చు చేయవలసిన అవసరం ఉండదని అన్నారు. కాలువల్లో పూడిక తొలగిస్తుంటే పాడై పోయిన కూలర్లు , పరుపులు వంటి భారీ వస్తువులు కూడా బయట పడడం విచారకరమని అన్నారు. కాలువ ప్రవాహానికి ఆటంకం కలిగించే ఈ తరహా వస్తువులు వేసిన వారికి జరిమానా విధించక తప్పదని అన్నారు. గతంలో మాదిరిగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసే ఆర్థిక భారం పడకుండా మునిసిపల్ వాహనాలు , సిబ్బంది సేవలను ఉపయోగించుకుంటూ శుభ్రం చేయిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా రోడ్ల ప్రక్కన అడ్డంగా పెరిగిన కొమ్మలు , చెట్లు తొలగించారు. పిచ్చి చెట్లు , పొదలు తొలగించి శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్ లైన్ వంతెన వద్ద రైల్వే ట్రాక్ ప్రక్కన కాలువలో చైన్ జి సి బి సహాయంతో పూడిక మొత్తం తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. సంజయ్ నగర్ లో అర్ధాంతరంగా నిలిచిపోయిన భవనాన్ని పూర్తి చేసి స్వశక్తి మహిళలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సంజయ్ నగర్ లోని ప్రభుత్వ పాటశాల కూడా సందర్శించారు. తమ ఇళ్లపైన ప్రమాదకరంగా తీగలు వేలాడుతున్నాయని పలువురు దృష్టికి తీసుకురాగా చర్య తీసుకోవాలని ట్రాన్స్ కొ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ సేవలు సరిగా అందుతున్నాయా అని ఆరా తీశారు. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా కాలువ కూడా నిర్మిస్తామని అన్నారు. ప్రతి చివరి ఇంటి వరకు మంచి నీళ్లందిస్తామని అన్నారు. కాగా 11 వ డివిజన్ ప్రజలు ఆయనకి సాదరంగా స్వాగతం పలకడంతో పాటు అభిమానంగా ఆయన అభిరుచి మేరకు నోటు పుస్తకాలు అందజేశారు . వృద్ధురాలు దాసరి కొమురమ్మ కూడా తన వంతుగా నోట్ పుస్తకం ఇవ్వడంతో మేయర్ ఆమె అభిమానానికి మురిసిపోయారు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్లు వడ్లూరి రవి , దాసరి సాంబమూర్తి , చిదురాల నాగరాజు , డేవిడ్ రాజు నాయకులు గడ్డం శ్రీనివాస్ , చుక్కల శ్రీనివాస్ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి . ఇ.ఇ . అఫ్తాబ్ , ఎ . ఇ అన్వేష్, టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ జవాన్ అడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరాంఘర్లో రోడ్డు విస్తరణ చర్యలు

**చిరు వ్యాపారుల డబ్బాల తొలగింపు, భారీ పోలీసు బందోబస్తు**




**రాజేంద్రనగర్, విశాలభారతి :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ వద్ద రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంతో పాటు రహదారిని విస్తరించాలనే లక్ష్యంతో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో రహదారి పక్కన ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల డబ్బాలను అధికారులు తొలగిస్తున్నారు. అయితే ఈ తొలగింపు చర్యలపై స్థానిక వ్యాపారుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా డబ్బాలను తొలగించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత సమయం ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగించుకునే అవకాశం ఉండేదని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు భారీగా పోలీసులను మోహరించారు. పోలీసుల పర్యవేక్షణలోనే తొలగింపు కార్యక్రమం కొనసాగుతోంది. అధికారులు, పోలీసులు సమన్వయంతో పరిస్థితిని అదుపులో ఉంచుతూ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వ్యాపారులు రాజేంద్రనగర్ సర్కిల్ డీసీ సురేందర్ రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు. కొంత గడువు ఇవ్వాలని, తమ జీవనాధారాన్ని కోల్పోకుండా చూడాలని వేడుకున్నారు. అయినప్పటికీ అధికారులు చర్యలు కొనసాగించడంతో వ్యాపారుల్లో అసహనం మరింత పెరిగింది. ఇక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు చిన్న వ్యాపారుల జీవనోపాధి మధ్య సమతుల్యత ఎలా సాధిస్తారన్నది ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు




- పేద విద్యార్థులు చదువులకు తీవ్ర నష్టం
- ప్రభుత్వ హామీలతో కళాశాలలు విద్యార్థులను చేర్చుకున్నారు
- ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్

**భద్రాద్రి ప్రతినిధి, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు సరైనది కాదని ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికి గడ్డలిపెట్టని హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చేయాలని ఏఐఎస్ఎఫ్.ఆందోళన చేసారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ప్రైవేటు యాజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోండి అనే తీర్పు సరైనది కాదు. అణాగారిన వర్గాలు నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి. ,మైనారిటీ విద్యార్థులలే ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారని వారిని ఈ తీర్పు వల్లన మరింత వేధింపులు గురి అవుతారని ఏఐఎస్ఎఫ్ పేర్కొంది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేటు యాజమాన్యాలు ఫీజులు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థుల సర్టిఫికేట్స్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారని, దీని వల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలనిఅన్నారు . హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చాలా చేయాలని, ప్రభుత్వానికి తక్షణమే ఫీజుల విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తోంది ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ కీర్తన మై సంజన మానస స్వప్న స్పందన కవిత సోని ఉదయ్ రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి




**యాదాద్రి భువనగిరి, విశాలభారతి :** వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. కలెక్టరేట్ లో అధికారులతో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. వడదెబ్బ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మధ్యాహ్నం వేళ బయటకు వెళ్లకుండా ఉండాలని, తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. మనోహర్, అధికారులు పాల్గొన్నారు.

## జయంతి గోడపత్రిక ఆవిష్కరణ



**యాదాద్రి భువనగిరి, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహనీయుల జయంతి ఉత్సవాల ప్రచార గోడపత్రికను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డిలు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సాహితి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేయాలి




**ముషీరాబాద్,విశాల భారతి:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని లాలాపేట్ శాంతి నగర్ లో సోషల్ వర్కర్ సాయి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం హాజరై అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పండుగలను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనాతిగా వస్తున్న ప్రతి పండుగకు ఒక చరిత్ర ఉంటుందని తెలిపారు. ముఖ్యమైన రోజులను గుర్తుపెట్టుకుని సమాజ సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సాయి మిత్ర బృందం అనిల్ కుమార్, వినోద్, హరి కిరణ్, శ్యామ్, సంతు, బాబు, సతీష్ కుమార్ లను వారు అభినందించారు.

## కట్టుదిట్టమైన భద్రత మధ్య ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

- మున్సిపల్ కార్యాలయం వద్ద భారీగా పోలీసుల మోహరింపు
- అవాంఛనీయ ఘటనలు నివారించేందుకు చర్యలు




**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. డీసీపీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు. గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పోలీసులు అప్రమత్తంగా బందోబస్తు ఏర్పాటు చేశారు .చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఎలాంటి అంతరాయం లేకుండా ఎన్నికలు నిర్వహించారు. పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు .

## హిమాయత్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య సేవలు**



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ వార్డు కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ కౌన్సిలర్లు బేగంబీ, బిల్లపాటి కవిత ఎల్లేష్, షాబాద్ కిషన్, పలగోల్ల విజయలక్ష్మీ, అశోక్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం శిబిరాన్ని సందర్శించిన వారు వైద్యులు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. శిబిరంలో స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఏఎస్ రోహిణి సింధూరికి హైకోర్టు షాక్



విశాలభారతి: రూ.7.5 కోట్ల ఎకో ఫ్రెండ్లీ బ్యాగుల స్కామ్ కేసులో ఐఏఎస్ అధికారిణి రోహిణి సింధూరికి కర్ణాటక హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ అవినీతి ఆరోపణలపై లోతైన విచారణ జరపాలని, ఇందుకు సంబంధించి ప్రాసిక్యూషన్‌కు వెంటనే అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. మార్కెట్ ధర కేవలం రూ.13 ఉన్న బ్యాగులను రూ.52 చొప్పున కొనుగోలు చేసి, ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.7.5 కోట్ల నష్టం చేకూర్చారనేది ప్రధాన ఆరోపణ. 2021లో మైసూర్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో ఈ అక్రమాలు జరిగినట్లు కేసు నమోదైంది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. శాఖాపరమైన విచారణలో క్లీన్ చిట్ వచ్చినంత మాత్రాన క్రిమినల్ విచారణ ఆగదని కోర్టు స్పష్టం చేసింది. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17A కింద విచారణ జరిపి నిజానిజాలను వెలికితీయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ప్రభుత్వ యంత్రాంగం విచారణకు అనుమతి ఇవ్వడంలో జాప్యం చేయడాన్ని తప్పుబడుతూ, చట్టం ముందు అందరూ సమానులేనని కోర్టు గుర్తుచేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో రోహిణి సింధూరిపై అధికారికంగా క్రిమినల్ దర్యాప్తు ప్రారంభం కానుంది. గతంలోనే రూప మౌద్గిల్ వంటి ఇతర అధికారులతో వివాదాల కారణంగా వార్తల్లో నిలిచిన ఈమెకు, ఇప్పుడు ఈ స్కామ్ కేసు పెద్ద చిక్కుగా మారింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇతర అధికారులకు కూడా ఈ తీర్పు ఒక హెచ్చరికగా నిలుస్తోంది. త్వరలోనే దర్యాప్తు సంస్థలు ఆమెను విచారించే అవకాశం ఉంది.

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ప్రస్తుతం పెను మార్పులు సంభవిస్తున్నాయి. ఒకప్పుడు కేవలం నివాస ప్రాంతాలకే పరిమితమైన నగరం, ఇప్పుడు ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని 'గోల్డెన్ ట్రయాంగిల్' (గచ్చిబౌలి-కోకాపేట-తెల్లాపూర్) ప్రాంతం నగరం యొక్క రూపురేఖలను మారుస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ధోరణులపై ప్రత్యేక కథనం.

- విశాలభారతి, హైదరాబాద్

# ఆకాశమే హద్దుగా..
# సిటీ రియాల్టీ
## వర్టికల్ ఎదుగుతున్న భాగ్యనగరం
### ఇన్వెస్టర్ల చూపు 'అద్దె' ఆదాయం వైపు.. వాణిజ్య విస్తరణతో మారుతున్న మహానగర ముఖచిత్రం

హైదరాబాద్ ఇప్పుడు వర్టికల్గా ఎదుగుతోంది. భూమి లభ్యత తగ్గడం, ఎఫ్.ఎస్.ఐ (FSI) నిబంధనల్లో వెసులుబాటు, మరియు పెరుగుతున్న జనాభా అవసరాల దృష్ట్యా నగరం ఇప్పుడు ఆకాశహర్మ్యాల నిలయంగా మారుతోంది. 2026 తొలి త్రైమాసికం గణాంకాలను పరిశీలిస్తే, గతంలో ఎన్నడూ లేని విధంగా రియల్ ఎస్టేట్ రంగం సరికొత్త పుంతలు తొక్కుతోంది. 50 అంతస్తుల ఆకాశహర్మ్యాలు హైదరాబాద్ కోర్ ఏరియాల్లో భూమి ధరలు ఆకాశాన్ని తాకడంతో, డెవలపర్లు ఇప్పుడు 'వర్టికల్ గ్రోత్' వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా గచ్చిబౌలి, కోకాపేట, మరియు తెల్లాపూర్ ప్రాంతాలను కలిపే 'గోల్డెన్ ట్రయాంగిల్' ఇప్పుడు 40 నుండి 50 అంతస్తుల భవనాలతో నిండిపోతోంది. కోకాపేట (నియోపోలిస్): ఇక్కడ దాదాపు 15కు పైగా ప్రాజెక్టులు 45 అంతస్తుల కంటే ఎక్కువ ఎత్తుతో నిర్మితమవుతున్నాయి. ఈ భారీ నిర్మాణాల కోసం 'అల్ట్రా-హై-స్ట్రెంత్ కాంక్రీట్' మరియు 'మైవాన్' (Mivan) టెక్నాలజీని వాడుతున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మందికి నివాస సదుపాయం కల్పించడంతో పాటు, భవనం చుట్టూ 70-80% ఖాళీ స్థలాన్ని పార్కులు, క్రీడా ప్రాంగణాల కోసం కేటాయించడం సాధ్యమవుతోంది.

#### అద్దె ఆదాయం: ఇన్వెస్టర్లకు వరం

ఐటీ హబ్‌లలో అద్దె గిరాకీ గణనీయంగా పెరిగింది. గతంలో 2.5% నుండి 3% గా ఉన్న వార్షిక అద్దె రాబడి (Rental Yield), 2026 నాటికి 4.2% నుండి 5% కి చేరుకుంది. ఐటీ కంపెనీలు పూర్తిస్థాయిలో 'వర్క్ ఫ్రమ్ ఆఫీస్' అమలు చేయడం, అంతర్జాతీయ సంస్థలు తమ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను (GCC) ఇక్కడే ఏర్పాటు చేయడం వల్ల నివాస గృహాలకు డిమాండ్ పెరిగింది. బై-టు-రెంట్ మోడల్: ప్రస్తుతం గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ పరిసరాల్లో ఇల్లు కొని అద్దెకు ఇవ్వడం అనేది అత్యంత లాభదాయకమైన పెట్టుబడిగా మారింది. ఒకప్పుడు కేవలం క్యాపిటల్ అప్రిషియేషన్ (ధర పెరుగుదల) కోసం చూసే ఇన్వెస్టర్లు, ఇప్పుడు స్థిరమైన నెలవారీ ఆదాయం కోసం రియల్ ఎస్టేట్‌ను ఎంచుకుంటున్నారు.

#### కమర్షియల్ హవా...

హైదరాబాద్ వాణిజ్య విభాగం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది. 2026 మొదటి త్రైమాసికంలోనే (Q1 2026) దాదాపు 8.7 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్-ఏ ఆఫీస్ స్పేస్ లీజింగ్ జరిగింది. ఇది గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 20% వృద్ధిని సూచిస్తోంది. కమర్షియల్ స్పేస్ పెరిగిన ప్రతిసారీ, దాని చుట్టుపక్కల 5-10 కిలోమీటర్ల పరిధిలో రెసిడెన్షియల్ డిమాండ్ పెరుగుతుంది. ఈ కారణంగానే కొండాపూర్, రాయదుర్గం మరియు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లో ఫ్లాట్ల ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి.



#### గ్రీన్ లివింగ్: పర్యావరణహిత గృహాలు

నేటి తరం కొనుగోలుదారులు కేవలం నాలుగు గోడల ఇల్లు మాత్రమే కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకుంటున్నారు. అందుకే 'ఈకో-ఫ్రెండ్లీ హోమ్స్' కు ఆదరణ పెరుగుతోంది. సోలార్ ప్యానెల్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, అధునాతన మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (STP), మరియు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వంటి సౌకర్యాలు తప్పనిసరి అవుతున్నాయి. ఇటువంటి గ్రీన్ ప్రాజెక్టుల నిర్మాణం ఖరీదైనది అయినప్పటికీ, వినియోగదారులు సాధారణ ప్రాజెక్టుల కంటే 5% నుండి 8% ప్రీమియం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు. దీర్ఘకాలంలో కరెంటు బిల్లులు తగ్గడం, మంచి గాలి, వెలుతురు లభించడం దీనికి ప్రధాన కారణాలు.

#### మౌలిక సదుపాయాల ఊతం...

నగర అభివృద్ధికి మెట్రో రైలు రెండో దశ (Phase 2) కీలకంగా మారింది. ఎయిర్‌పోర్ట్ మెట్రో కనెక్టివిటీ మరియు మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు రియల్ ఎస్టేట్ విలువను పెంచుతున్నాయి. ముఖ్యంగా రీజనల్ రింగ్ రోడ్ (RRR) పనులు వేగవంతం కావడంతో, నగర శివార్లలోని భూములకు కూడా మంచి ధరలు పలుకుతున్నాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఇప్పుడు కేవలం భూముల విక్రయాలకే పరిమితం కాకుండా, ఒక పక్కా ప్రణాళికాబద్ధమైన వృద్ధి వైపు సాగుతోంది. ఆకాశహర్మ్యాల నిర్మాణం, గ్రీన్ లివింగ్ కాన్సెప్ట్, మరియు బలమైన కమర్షియల్ బేస్ వెరసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి. ఇన్వెస్టర్లు మరియు సొంత ఇల్లు కొనుగోలు చేసేవారు.. ఈ మార్పులను గమనించి సరైన నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తులో మంచి లాభాలను పొందే అవకాశం ఉంది.

**కోకాపేట : రూ 12,000 - 14,500**

అనుకూలం : అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, నియోపోలిస్ డెవలప్‌మెంట్.

**తెల్లాపూర్ : రూ 8,500 - 10,200**


అనుకులం: ప్రాజెక్టులు, ప్రశాంతమైన వాతావరణం, ఓఆర్ఆర్ కు దగ్గరగా ఉండటం.

**గచ్చిబౌలి : రూ 11,000 - 13,500**

అనుకూలతలు : ఐటీ హబ్ కావడంతో అద్దె గిరాకీ అత్యధికం.

**కొండాపూర్ : రూ 9,000 - 11,000**

అనుకూలం: సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత.



## చరిత్ర సృష్టించిన

# నేషనల్ క్రష్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న అంతర్జాతీయ వేదికలపై మరోసారి భారత గౌరవాన్ని చాటారు. జపాన్‌లో జరిగే ప్రతిష్టాత్మక క్రంచీరోల్ యానిమే అవార్డ్స్‌లో వరుసగా రెండోసారి ప్రెజెంటర్‌గా ఎంపిక కావడం ద్వారా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఇప్పటికే 2024లో ఈ అవార్డుల వేదికపై మెరిసిన రష్మిక... ఇప్పుడు మళ్లీ అదే వేదికపై కనిపించబోతున్నారు. దీంతో ఈ అవార్డ్స్‌లో రెండుసార్లు ప్రెజెంటర్‌గా వ్యవహరించిన తొలి భారతీయ సినీ సెలబ్రిటీగా ఆమె చరిత్ర సృష్టించారు.ఈసారి క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 10వ ఎడిషన్ మే 23న టోక్యోలో అంగరంగ వైభవంగా జరగనుంది. యానిమేటెడ్ చిత్రాలు, వెబ్ సిరీస్‌లలో ప్రతిభ కనబరిచిన కళాకారులను సత్కరించే ఈ వేడుక ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యం కలిగి ఉంది. ఈ వేడుకలో హాలీవుడ్‌కు చెందిన ప్రముఖులతో కలిసి రష్మిక విజేతలకు అవార్డులు అందజేయనున్నారు. ఆమె పాల్గొనడం వల్ల భారతీయ ప్రేక్షకుల్లో కూడా ఈ ఈవెంట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. పుష్ప సినిమాలో 'శ్రీవల్లి' పాత్ర ద్వారా రష్మిక మందన్నకు జపాన్‌లో విశేషమైన క్రేజ్ వచ్చింది. అక్కడి ప్రేక్షకులు ఆమె నటనకు ఫిదా అయ్యారు. సోషల్ మీడియాలో కూడా భారీగా అభిమానులను సంపాదించుకున్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.